# పసువుల పేనాలకి యిలవలున్నాయి గాని మడిసి పేనాలికి యిలవేటి బాబయ్యా!


ఆ మహానగరానికి అవతలి అంచున ట్రంక్‌రోడ్డు వెంకోజీపాలెం దగ్గర వంకరపోతుంది. ఇట్నుంచి వెళ్తే తూర్పువేపుకీ అట్నుంచి పట్నంలోకి వస్తే దక్షిణంగానూ. ఆ కార్నర్‌కి రెండువేపులా సమదూరంలో రోడ్డు సిగ్నలు బోర్డులుకూడా ఉన్నాయి. అవి నడిచి వెళ్ళేవాళ్ళకీ, నాటుబళ్ళమీదా సైకిళ్ళమీదా వెళ్ళేవాళ్ళకి కనిపిస్తాయి. స్పీడుగా స్కూటర్లు కార్లూ, లారీలూ, బస్సులూ నడిపేవాళ్ళకి కూడా గమనించే సదుద్దేశం వుంటే మాత్రం కన్పిస్తాయి. అంచేత చాలా మందికి అవి కనిపించవు.

దానిని డేంజరన్ కార్నర్‌గా ప్రభుత్వమూ ప్రజలూ చాలా నాళ్ళయి ఎన్నో ఏళ్ళయి గుర్తించేరు. వెంకోజీపాలెంలో రోడ్డువారనున్న కొన్ని కొంపలుకూల్చివేస్తే తప్ప ఆ రోడ్డుని తిన్నజేయడం, ప్రమాదాలు తగ్గించడమూ తప్పించడమూ అసాధ్యమని ఏనాడో నిర్ధారణకు వచ్చేసి డేంజరన్ కార్నరుని డేంజరన్‌గానే అలానే ఉంచేసారు. దానిపేరలాగే నిలబెట్టేరు.

ఆ రోడ్డుని తిన్న జేయకుండానే అక్కడ కొన్ని కొంపలు నేలమట్టమయిపోయాయి. ఇంటికొకడు చొప్పున సాలీనా అయిదారుగురు అక్కడ రోడ్డు ప్రమాదాల్లో ఆహుతులైపోయారు. అలా పోయిన ప్రాణాలకు విలువ కట్టించి అక్కడ ప్రమాదాల్లో చచ్చిపోయినవాళ్ళ వారసులికి కోర్టులిచ్చిన పరిహారం సొమ్ముతో పది కిలోమీటర్ల దూరం నున్నని సిమ్మెంటు రోడ్డు వేయించవచ్చును.

ఆటర్నింగ్ దగ్గరున్న యింట్లో వుండే ఆ ఎర్రటి మనిషి పాతిక ముప్పయిరోడ్డు ప్రమాదాలను ప్రత్యక్షంగా చూచింది. ఆవిడని వెంకోజీపాలెం ఎర్రమ్మనే అంటారు. ఎర్రమ్మ వెర్రిదికాదు. ఎర్రగా పుట్టిందని దానికన్నవాళ్ళే పెట్టిన పేరది.

ఈ మధ్య చింతతో మసకబారింది గాని, అంతకుముందు అబ్బో! దబ్బపండుచాయ. మందారపువ్వు మిసిమి కొంటెతనం, చిలిపితనం, జాణతనం, ఒరగన్నూ, వాలుగన్నూ– ఇవేవీ లేని కాటుక కళ్ళ ఎర్రమ్మను ఆమె వయసులో కూడా



# మాటల్లో మంచిగంధం

ఎవరూ వెక్కిరింతలూ, వేళాకోళాలూ, ఎకసెక్కేలూ ఆడి ఉ డరనీ, ఆవిడ మీదనుంచి వచ్చేగాలినైనా తాకి వుండర్రనీ ఖచ్చితంగా చెప్పవచు ను. ఆమాట నమ్మాల్సిందే.

అంత ఖచ్చితంగ చెప్పడానికింకా ఆధారాలున్నాయి. ని నడకలో టక్కుటిక్కులూ లటుకుటుకులూ లేవు. ఒయ్యారాలూ, వగలమా తనాలూ ఆవిడ సన్నని నడుం మీదాలేవు. నిండైన గుండెల మీదాలేవు. కుండంత కొప్పుమీదాలేవు. తుంటిమీద అంతకంటే లేవు. ఆవిడ మాటల్లోకూడా తియ్యని త్తదనమే తప్ప ఖయివంనే పొగరు త్తనంలేదు. అప్పుడప్పుడు తాను చిన మంచి సినిమాల్లో పేరుమోసిన హా ్యగాళ్ళ చేష్టలకీ, మాటలకీ పెదవి మీదో, బు మీదో చిన్న నవ్వు మొలకనే సిగ్గుమొగ్గనే ఒక లిప్తసేపు విలువుకొనేది గాని సా వాళ్ళలాగా వగలబడిపోనూలేదు. ఎర బడిపోనూలేదు. ఏనాటిదో ఆ స్వభావం అందుకేనేమో ఆమెను నచ్చని వాళ వరైనా ఉంటే వాళ్ళుకూడా ఆమెను మె ్ళకుంటారు.

పదేళ్ళక్రిందట ఎర్రమ్మ తన పెనిమిటితో వెంకోజీపా ం వచ్చింది. వాళ్ళాయన ట్రంక్‌రోడ్డు తూర్పువేపున తేంజరన్ కార్నర్ గ్గర రెండు పెంట్లబూమిని నాయుడుగ వద్ద ఏకసాలుకి అద్దెకు తీసుకొని కర్రల డితి పెట్టాడు. ఇటుకొన్ని గ్రామాలక అటుకొన్ని గ్రామాలకూ రాత్రీ పగలూ నకుండా, తిండీ తిప్పలూ లేకుండా వెళ్ళి రుగుడుతోటలు బేరాలాడుకొని, ఎద్వాను స్తూ వ్యాపారం పెంచుకున్నాడు. మొద సంవత్సరం తిరక్కుడానే మరోరెండే ్ళకు కవులు పొడిగించుకున్నాడు. రెండేళ్ళూ తిరక్కుండానే నాయుడ గారిని మంచి చేసుకొని ఆ రెండు సెం మడి ముక్క క్రియానికే కొనుక్కున్నా ు. అడితీలో ఎర్రమ్మే స్వయంగా స కుదింపించడం, పేళ్ళు చీరించడం, తూకాలు తూయించడం, అమ్మకాలు సాగించడం చేసేది, పెనిమిటి తోపల బేరాలకి వెళ్ళినప్పుడల్లా. నాలుగేళ్ళుతిరిగే సరికి ఎర్రమ్మ మొగుడు త గిపోతున్నాడు. పొడిదగ్గుతో కుకుసలాడిపోతున్నాడు. రాత్రిపడితే ఒళ్ళంతా కుతకుత ఉడికి పోతున్నాడు. మద్దిలపాలెం ఆచారిగారి దగ్గర ముందులిప్పించింది.

ఓ రోజున తెల్లారగట్ల పళ్ళుదోముకుంటూ "ఎర్రా! ఏటే రక్తం గాంతంది నోటంట" అని పెనిమిటి బెగిలిపోతూ చిన్నకేక పెట్టేడు.

"వేడి జేనుంటదేమోనయ్యా! ఆహారూ ఊవూరూ కానకుండా, తిండీ తిప్పలూ లేకుండా పొగులూ, రేయి జాంకారం తోటలంట తిరుగుతున్నావ్ గందా" అని సర్దిచెప్పింది గాని, ఎర్రమ్మ వెంటనే ఆచారిగారి దగ్గరకు పరుగెత్తుకొని వెళ్ళి అరగంటలో అతన్ని తీసుకొనివచ్చింది. ఆచారి పరీక్షలు జేసి "అయితే మందు మార్చుదాముండు. సన్నయ్యకొట్టుకెళ్ళి అర్జీసరం పట్టుకొచ్చి కషాయం కాసి తాగించు. ఆకొట్లో అది లేదంటే దిగులు పడకు. వెన్నా పటిక పంచదారా తేనెతో కలిపి యిచ్చేయ్. రెండ్రోజులు పోనిచ్చి మీ ఆయన కెలాగుందో జెప్పు" అని అనేసరికి, అతని గాభరా గుర్తించి ఆచారి కళ్ళల్లోకి నిదానంగా చూస్తూ,

"ఏటాచారిబాబుగారూ" ఏటా సుస్తీ అని ఆతృతగా అడిగింది.

"ఏం భయంలేదు. ఏం భయంలేదు. నీకేం భయంలేదు ఏటి జ్వరమనుకున్నాను. అది-అది-టీబీ అతనికి పాకలో మంచం వేయించు-పాకంతా ధూపం బెట్టు. ఏ రోజు బట్టలా రోజుతికించి రెండురోజులుపోనిచ్చి నువ్వు వచ్చే శంఖపోటలీరసం తయారుజేసిస్తాను. అది కొన్నాళ్ళు వాడుదూగాని" అని చెప్పి ఆచారిగారు సైకిలెక్కి మద్దిలపాలెం వెళ్ళిపోయారు-

ఆయనలా కదిలి వెళ్ళగానే ఎర్రమ్మ ఒక్కురంది. ఇరుగమ్మ దాని వేవిళ్ళంది.

ఆచారిగారు మందులు మార్చేరు శంఖపోటలీ రసమిచ్చారు-ఎర్రమ్మ పెనిమిటికి తగ్గలేదు- బెంగపెట్టుకొని పాకలో మంచానికి బల్లిలా అంటుకుపోయాడు.

-నెలలు గడిచేకొద్దీ ఎర్రమ్మ మరింత మిసమిసగా ఒళ్ళు చేయడం వాళ్ళాయన కునుకుడు కళ్ళతో కనిపెడుతున్నాడు. ఓ రాత్రి ఎర్రమ్మని దగ్గరికి పిలిచి, యిది మాయదారి రోగమే ఎర్రా! నన్నెలాగా యిది మింగేస్తది నువ్వుజూస్తే ఒట్టిమనిసివికావు. ఎలా బతుకుతావో ఏటో అన్నాళ్ళంట తిరిగితేనేగాని అడితీ యాపారం సాగబోదుగాక సాగబోదు



గణపతిరాజు అచ్యుతరామరాజు కథ

ఎర్రవమాన్పులుచ్చుకున్న తోట వాళ్ళు సరుకు పంపడడం ఎగేసీసేరు. ఆడ యిండా కూతుర్రుని నువ్వేటి తిరగ్గలవు-ఆ సితిలో ఉన్నకాడకి సరుకమ్మీసి నాలుగు పరకలు సేతిలుంచుకో'' అపైని ఆబగవంతుడే ఉన్నాడు'' అన్నాడు ఎండిపోయిన గొంతుకతో, పూచికపుల్లల్లాంటి సేతుల్తో ఎర్రమ్మని తడువుకుంటూ.

మొగుడి చెక్కుల మీద నీటిబొట్లు తుడుస్తూ, ఎలుగురానిన గొంతుకతో ఎర్రమ్మ "నారోసినేడు ఆడే నీ సేస్తాడు నువ్వేటీ బెగిలిపోకు-సింతెట్టుకోకు. నువ్వెవరికీ అన్నేయం సెయ నేదు. ఒడిసొమ్ము ఒడేసుకోలేదు. నీ సత్తెమే, నీనాయమే గాస్తది. ఇంటిల్లిపాదినీ గాస్తది. నీ ఒంశాన్నిగాస్తది. బెగిలిపోకు. బెగిలిపోకు నీమాట నేనేనాడు జవదాటినాను. అలాగే సేద్దాం. అడతీ అమ్మేద్దాం. నీకు పెద్దాసుపతిరిలో ఒయిద్దుగుం సేయిస్తాను. ఏడుకొండలోడి దయవల్ల, సిమ్మాదిరప్పన్న సలవ వల్ల, కనకమాలచ్చిమి కనికరంవల్ల నువ్వు మళ్లి బతికి బట్ట కడతావు. బెగిలిపోకు. నాకొండవిగాదా?'' అనేసి మొగుణ్ణి ఒళ్లంతా ముద్దులు పెట్టేసకుంది. చీకిపోయిన మొగుడారాత్రి చందురుళ్ళా వెలిగిపోయాడు.

ఆ తెల్లారిగట్ల పాకలో ఎర్రమ్మ మొగుడి ఒళ్ళుకడిగి ధూపం పెడుతుండాగా ఎదుటి తోటలో నాయుడుగారి పదమూడేళ్ళ పెద్దబ్బాయి పరుగు పరుగున వచ్చి "ఎర్రమ్మా! ఎర్రమా! ఈవేళ కొత్తకారు తీస్తున్నారు. మమ్మీ, డాడీ నిన్ను రమ్మంటున్నారు. నువ్వెదురొస్తే మంచిదంట. జల్దీ జల్దీరా'' అని తుర్రున మళ్ళీ పారిపొయేడు.

''నన్నెల్లి రమ్మంటావయ్యా ఓసిటుం'' ఎర్రమ్మ అడిగింది.

"అడగాలటే ఎర్రా! ఆరికి నీ శకునం అంత గురున్నప్పుడు కాదనకెళ్ళరా'' పెనిమిటన్నాడు.

ఎర్రమ్మ పాకలోంచి యింట్లోకి వెళ్ళి, స్నానం చేసి పసుపు కోక కట్టుకొని, కొప్పుముడి పెట్టుకొని, కంటికి కాటుకా నుదుట రూపాయికాసంత కుంకం బొట్టూ పెట్టుకొని, ఏడుకొండల వాడికీ, సింహాద్రి అప్పన్నకూ, కనకమహాలక్ష్మికీ దండాలు పెట్టుకొని బయుట కొస్తుండగా

''ఇంకో అరగంటకి ఒర్జం వచ్చేస్తాదని యిలా వచ్చిసేను. పెద్దబ్బాయి సరిగ్గా చెప్పాడోలేదో అని'' అంటూ నాయుడుగారు గదిలో అడుగు పెట్టారు.

''ఏమీలేదు బాబయ్యగారూ! మావేళ్ళకి ఒంట్లో బాగోలేదు కదా. ఒళ్ళు కడిగి పాకలో దూవం ఎట్టేసరికి ఆలీసమైపోయింది''

"ఏటయిందేటయిందేటి మీవాడికి. నాకెవరూ చెప్పనేలేదు. పద పద.. మీవాణ్ణి చూస్తాను'' అంటూ ఎర్రమ్మ వెనకాతలే పాకలకి వెళ్లారు. నాయుడుగారు కర్రమ్మ మంచానికెడంగా ఓ చెక్క కుర్చీ వేసింది.

తనకీ, తన ఎర్రికీ, దాని కడుపునున్న కాయకీ కలగబోతున్న కష్టాలన్నీ ఎర్రమ్మ పెనిమిటికి బయస్కోపులో బొమ్మల్లా చికిరి కళ్లల్లో చివుమ్మకునే సరికి కళ్ళుకెళ్ళున దగ్గుతెరలూ, పెళ్ళు పెళ్ళున దుఃఖపు సెగలూ వచ్చేసేయి. అతని సొదంతా జాలిగావిని నాయుడుగారన్నారు-


''ఎర్రమ్మా! నీమొగుణ్ణి ఏం బెగిలిపోవద్దనం. ఈ అడితే నేనమ్మిపెడతానం. అతగాడికి పెద్దాసుపత్రిలో పెద్ద డాక్టరుచేత వయిద్యం చేయిస్తాను. మెద్రాసు నుంచి మందులు తెప్పిస్తాను. ఎంత కర్చయినా నేను బరాయించుకుంటాను. తరవాత లెక్కలు చూసుకోవచ్చు. మీకేం బయంలేదు.'' పొందూరు సిల్కు చొక్కామీద బంగారపు ఫ్రేము కళ్ళద్దాలు తుడుచుకుంటూ ఆచి ఆచి తూచి ఆమాటలన్నారు.

ఎర్రమ్మ మొగుడు ఏనుగంత బలం కూడదీసుకొని ఎండిపోయిన తన రెండు చేతుల్నీ దిగెండిపోయిన గుండెల మీదకి చేర్చుకొని నాయుడుగారికి దండం పెట్టేడు. "ఎళ్ళిరా ఎర్రా!'' అని ఆవిడతో చెప్పేడు.

నాయుడుగారూ, ఎర్రమ్మా ఎదుటి తోటలోకి సింహాల గుమ్మందాటి, చపటారోడ్డు మీద వందగజాలూ గబగబా వెళ్ళేసరికి, బంగళావుందు ఎర్రమ్మకంటేఎర్రగా ఉన్న ఓ ఎర్రటి కారుకిముందు చక్రాల ముందర రెండు బూడిద గుమ్మడికాయలూ, కారు బాడీ ముందు పసుపూ కుంకుమా రాస్తున్న నాయుడుగారి భార్యా కనిపించేసరికి "ఆలీసమయిపోయిందమ్మగారూ'' అంది ఎర్రమ్మ.

ఎర్రమ్మని చూడగానే నాయుడుగారి భార్య మొగమంతా నవ్వు చేసుకొని పొంగిపోతూ "రా!రా! ఎర్రమ్మా! నీకోసమే జూస్తున్నాం. అదిగో ఆ నీళ్ళ బిందెత్తుకొని యిలా ఎదురుగా రా!'' అంటూ కారు ముందు సీట్లో కూర్చుంది. వెనక సీట్లో ఆవిడ యిద్దరు కొడుకులూ, కూతురూ కూర్చున్నారు-

తోటమాలి అందించిన నీళ్ళబిందె ఎత్తుకొని ముఖంనిండా నవ్వుపూసుకొని, నోటినిండా "ఇలాటియ్యి పదికార్లు కలగాల. పదిమేడలు కలగాల. పదితోటలు కలగాల. మీఇంటిల్లపాదిరీ సల్లగుండాల'' అంటూ ఎర్రమ్మ ఎదురు వస్తుండగా నాయుడుగారు



కారు స్టార్టుచేసి బూడిదగుమ్మడికాయలు మట్టించి, ఎదురొచ్చిన ఎర్రమ్మకు పిల్లలు టాటా చెబుతుండగా పుమున తోట దాటించేరు కారుని.

నీళ్ళబిందె తోటవాలికిచ్చేసి బూడిదగుమ్మడి పచ్చడి పచ్చయిపోయిన చపటామీద, అతడిని తప్పించుకుంటూ పరుగు పరుగున యింటికి పోయింది ఎర్రమ్మ.

పెనిమిటిని కూర్చోబెట్టి ఆచారిచ్చిన కషాయం నోట్లో పోసింది. అతన్ని ఎడంచేతికి జేరవేసుకొని కుడిచేత్తో అతని గుండెల మీద రాసింది-అలారాస్తూ అన్నది.

"ఆబాబు సెక్రం అడ్డేసినాడు. కూలిపోతున్న వంన కొంవకి దన్నెట్టినాడాబాబు. నీకేం బెంగనేదు. జాంకారం తోటలోళ్ళ బాకీలన్నీ ఆ బాబుకి సెప్పేయ్-ఆబాబే ఒసూళ్ళేట్టిస్తాడు. ఆ బాబు సెక్రం అడ్డేసినాడు."

కళ్ళ నీల్ళు గుక్కుకుంటూ పెనిమిటన్నాడు: "ఆబాకీలన్నీ వాళ్ళ దారేనే ఎర్రా! ఓకాయితం వంక్కయినా రాయిచ్చుకోనేదు. ఏబయి అరవయి వేలదాకా ఏటిపాలేనే ఎర్రా! నిన్నద్దానం జేసినానే ఎర్రా! నిన్ను నీకడుపులో కాయినీ గంగ పాల్జేసానే ఎర్రా! ఎలా యిమకునొస్తావే ఎర్రా! ఏందారోనే ఎర్రా!" పెళ్ళ పెళ్ళున ఏడ్చాడు. కెళ్ళుకెళ్ళున దగ్గాడు. భళ్ళుభళ్ళుమని రక్తంగక్కేడు.

ఆ మరుచటిరోజునే ఎర్రమ్మ మొగుణ్ణి పెద్దాసుపత్రిలో జాయిన్ చేసారు నాయుడుగారు-ఆరెండోరోజునే అడితిలో సరుగుడు కర్రా, కంపా, చితుకా టౌనులో ఇంకో అడితికి అమ్మేసేరు నాయుడుగారు. "అందాకా యీ అయిదొందలుంచని" ఎర్రమ్మకిచ్చారు నాయుడుగారు-పదోరోజునాటికి ఆరాల్తీసి తన పెనిమిటికి రావలసిన బాకీలు కొన్ని వసూల్చేసారు నాయుడుగారు. పదకొండోరోజున ఎర్రమ్మను బంగళాకు పిలిచి లెక్కలన్నీ చెప్పి వసూళ్ళన్నీ యిచ్చేసారు నాయుడుగారు. మళ్ళీ మళ్ళ ధైర్యం చెప్పారు నాయుడుగారు.

"ఈ బాబు ఏనుంని గానిన యిష్టవంవారతే! సెక్కిన్నిగానిన స్రీకుర్షటమూరితే! ఈబాబు సెకరం అడ్డెయ్యకపోతే మాగతేంగాను" అని నాయుడుగారికి వెయ్యి దణ్ణాలు పెట్టుకుంది మనసులోనే ఎర్రమ్మ. ఆయన దగ్గరే డబ్బుంచమని చెప్పి వచ్చిసింది.

రోజూ రెండుపూటలూ పెద్దాసుపత్రికి మందులూ, మాకులూ, జావలూ, కాఫీలూ మోస్తూ, కడుపులో బిడ్డణ్ణి మోస్తూ రోజులీడుస్తూ పెనిమిటికి సేవలు చేస్తూనే ఉంది. రోగం గురించి పెనిమిటేం చెప్పడు. పెద్ద డాక్టరేం చెప్పడు చిన్న డాక్టరేం చెప్పడు. స్వీపరేం చెప్పడు. సిస్టరేం చెప్పదు అలాగో నాలుగుమాసాలు మోసింది ఎర్రమ్మ.


ఓరోజు వుదయాన్నే ఎర్రకారెక్కి ఎక్కడికో వెళ్ళబోతున్న నాయుడుగారిని బంగళాదగ్గర కలిసింది- "ఏం ఎర్రమ్మా నీకు కబురుపెడదామనుకుంటున్నాను. నువ్వే వచ్చావ్" అనేసరికి గట్టిగా నేలకంటుకుపోయేటట్లు కాళ్ళు నిలదొక్కింది. పక్క గోడమీద ఓ చేయి గట్టిగా అతికించేసింది.

నాయుడుగారు సానునయంగా అన్నారు బయం పడకు. బయం పడకు. నిన్నరాత్రే క్లబ్బులో పెద్ద డాక్టర్ని కలిసేను. మీ అతన్ని మదనపల్లి పంపిస్తే అక్కడ బాగుపడొచ్చేమో అన్నాడాయన. నువ్వు చూస్తే ఒట్టి మనిషివి కావు. అదే ఆలోచిస్తున్నా నెలాగా అని. ఖర్చుగురించి ఏం బెంగలేదు. నీ అడితీ అమ్మినడబ్బుంది- మీ బాకీలవాళ్ళిచ్చిన డబ్బుంది. మిగతావేళ్ల దగ్గర కూడా వసూళ్లుజేస్తాను. మీ డబ్బే నాదగ్గర మూలుగుతావుంది. డబ్బు గురించి ఏం బెంగలేదు. మదనపిల్లి చూస్తే దూరాభారం. నువ్వు జూస్తే ఒట్టిమనిషివికావు. ఏంచేద్దునా అని రాత్రంతా నిద్ర పట్టలేదు."

గుండె గొంతుల్లోంచి సన్నగా మాటలు పెగిలించుకొని ఎర్రమ్మ అంది "బాబయ్యా మీరే బగవంతుడని నమ్ముకున్నాను. రోజూ దణ్ణాలెట్టుకుంటున్నాను. మీకే పూజలు జేసుకుంటున్నాను. మాగురించి మీరు పడతున్న పుర్రాకులన్నీ సూత్తున్నాను. నేనేటిసెప్పను? ఏటి సెప్పగలను. మావోడు బతికి బట్ట కడతాడన్న బాగ్గమే కలిగిన్నాడు. మాకొంపాగోడూ, నివేననమూ మీరే రాయించేసుకోండి-అతగాణ్ణి బతికించడానికి మీరు మదనపిల్లి కాదు దేశాంతరం కడతానన్నా ఒద్దనగలనా! మీఇస్టాపెకారమే సెయ్యండి బాబయ్యా!"

ఎర్రమ్మా! నువ్వు ఎర్రిదానివేనే! నీ ఆస్తిపాస్తులు నాకు రాసిచ్చిమని అడిగేనా నేను? దూరాభారం అన్నానుగాని. ఒట్టిదానివి గాదక్కడ ఒంటరిగా ఉండగలవా అన్నాను గాని. సర్లే రెడీగా వుండు. రెండు మూడురోజుల్లో మధనపిల్లి వెళ్దాము" అని చెప్పి నాయుడుగారు ఎర్రకారెక్కి టౌనులోకి పోయారు.

వారం రోజులు తిరక్కుండా నాయుడుగారు ఎర్రమ్మనీ ఆవిడి పెనెమిటినీ తానే స్వయంగా మదనపిల్లి తీసుకొని వెళ్ళి అతికష్టమ్మీద సేనిటోరియం వాళ్ళని వప్పించి ఎర్రమ్మ పెనిమిటిని జాయిన్ చేసారు. పెనిమిటి చెప్పిన ధైర్యంతో ఎర్రమ్మ



నాయుడుగారితో పాటు తిరిగి వచ్చేసింది.

ఎర్రమ్మ కడుపులో పిలక పిండి అయి, కసుగాయయి కాయయి పండ బోతున్న సమయం వరకూ యిరుగమ్మా పొరుగమ్మా ఎప్పటికప్పుడు సాయం చేస్తూనే ఉన్నారు. పుట్టబోయే బిడ్డ గురించి ఆకాశమంత ఎత్తు ఎదుగుతూ మదనపల్లి ఆస్పత్రిలో కృశించి పోతున్న మగని గురించి అగాధమంత లోతుల్లోకి మునిగిపోతూ, ఎదుగుతూ, మునుగుతూ, పనీపాటూ మానకుండా తొమ్మిది నెలలూ నింపుకుంది ఎర్రమ్మ.

రెండుమూడు రోజుల్లో ఎర్రమ్మ ప్రసవిస్తుందనగా నొప్పులు మొదలవగానే కబురు తెలిసి నాయుడుగారి భార్య వంటమనిషిని తోడిచ్చి తమ ఎర్రకారు మీద ఎర్రమ్మను రంగమ్మగారి హాస్పత్రికి తరలించేరు. ఆ కారులో కూర్చున్నంత సేపూ ఎర్రమ్మ సుడి చచ్చిపోయింది.

రంగమ్మ డాక్టరుగారి చేతి చల్లదనం వల్ల నాలుగోరోజున ఎర్రమ్మకు గారకాయ లాంటి బిడ్డడు పుట్టేడు. పుంటిగుడ్డుని చూచి ఎర్రమ్మతో పాటు, చూడవచ్చిన యిరుగుపొరుగమ్మలక్కలు కూడా మురిసి పోయేరు. కన్నూ, ముక్కూ, నోరూ, చెవలూ తీరు తీరుగా ఉన్నాయా బిడ్డకి. పెదిగితే తెల్ల ఐడతాడని అనుకున్నారు వాళ్లంతా.

ఏడోరోజున హాస్పత్రినుంచి డిశ్చార్జయి బిడ్డడితో యింటికి వచ్చింతర్వాత నాయుడుగారి భార్య ద్వారా పెనిమిటి చావు కబురు చల్లగా తెలిసింది.

"ఏం జేస్తావమ్మగారూ రుణాను బంధం మా ఆయనికి ఆయుర్దాయమంతే రాసుంటాడు బగమంతుడు. నీతయినోడు నిజాయితయినోడు. నికార్సయినోడు. నిప్పులాంటోడు. అలాంటోళ్ళకే అర్ధమర్దాంతరం సావురాసి పెడతాడు బగమంతుడు. ఆడు పోయినాడని నాకు సింతనేమ. ఆమాయదారి రోగమే ఆడికి నరకవేతో సూపించింది. ఇంకత్తగాడు సొరగానికే పోతాడు. నాకు తెలుసమ్మగోరూ, అతగాడికి సొరగం తలుపులే తెరిసి వుంటారు. ఆడో దేవుడు.. కాని.. కానమ్మగోరూ ఈ గుడ్డునైనా సూసుకున్నాడు గాడదే సింత. నాయుడుబాబుగోరికి మాట దక్కించలేకపోయినాడదే సింత." గుడ్లనీరు కుక్కుకుంటూ పైటచెంగుతో నోరు నొక్కు కుంటూ పిల్లవాణ్ణి పొదువుకొని తెలివి తప్పిపోయింది ఎర్రమ్మ.

ఆ మరచటి రోజున నాయుడుగారు ఎర్రమ్మ యింటికి వచ్చి ఆవిడి పొత్తిళ్ళలో ఉన్న బిడ్డడిని చూస్తూ "ఎర్రమ్మా! జరిగిపోయిందేదో జరిగిపోయింది. మీ డబ్బంతా నాదగ్గరే వుంది. అదేం కరుసు సెయ్యలేదు. ఈ ఛణాన్నిచ్చీమంటే యిచ్చేస్తాను. నీ వాళ్ళ దగ్గర కెవరికాడకైనా మిమ్మల్ని పంపించీమంటే ఆ ఏర్పాట్లు జేస్తాను. నీకూ, నీ యీబిడ్డకీ బతికినంతకాలం లోటు లేనంత డబ్బు, నీడబ్బు, నాదగ్గరుంది. ఏం జెయ్యమంటావో ఆలోసించుకొని జెప్పు అదే సేస్తాను" అని చెప్పారు.


ఎర్రమ్మ నిభాయించుకొని అంది: "బాబయ్యా! కర్రలడితీ మాకచ్చిరానేదు. ఆయాపారమే సెయ్యకపోతే మావోడికా రోగమే రాకపోనేమో. అది మమ్మల్నొకసాని కెత్తినట్టు గెత్తి పాతాళంలోకి పాతేసింది. మాకచ్చొచ్చింది పాల యాపారవే. మీదయుంటే ఓ రెండుగేదెల్ని కొనుక్కుందారని ఉంది. మీరు దయసూపితే ఆ బగమంతుడూ దయసూస్తాడు. మీ దయుంటే ఈ పసిగుడ్డు నెలాగైనా పెంసుకు రాగలనని దవిరియంగానే వుంది."

రెండురోజుల్లో ఎర్రమ్మ పాకలోకి పశులకాపరి కుర్రాడితో సహా నాలుగు గేదెలవతరించాయి. పాల వ్యాపారం పెట్టింది ఎర్రమ్మ.


క్రమంగా ఎర్రమ్మ కొడుకు ఉగ్గు ఉంగాలన్నాడు. గబగబా పాకరడం నేర్చాడు. చిటిపొటి తప్పటడుగులేస్తూ యిల్లూ పాకా తిరిగి తల్లి ఒడిలోకి తారడం నేర్చాడు. 'నేపేరేట్రా' అని ఎవరేనా అడిగితే "లాజు" అని చిటినవ్వుతో చెప్పడం నేర్చాడు. 'అమ్మథ' 'అత్త' అనేరోజుల్లోనే నాలుగేసి అక్షరాల మాటలు నత్తిలేకుండా పలకడం నేర్చాడు. ఏం చదువుకుంటావంటే "కలట్టరు" అనడం నేర్చాడు. తల్లికి చెప్పా చెయ్యకుండా నాయుడుగారి తోటలోకి బుడిబుడిగా నడవడం, ఆ తోటలో జామి చెట్లెక్కబోవడం నేర్చేసేడు.

రాజు పెరుగుతున్నాడు. ఎర్రమ్మ పాల వ్యాపారం పెరుగుతుంది. వాడుక లెచ్చయినాయి. పాకలూ, పాకల్లో గేదెలూ హెచ్చయినాయి. పాపం పెరిగినట్టు పట్టణం కూడా పెరుగుతూనే ఉంది. ఎర్రమ్మ బిడ్డడని పాలెంలో వాళ్ళు, నాయుడుగారి తోటలో వాళ్ళూ రాజుని ముద్దుగా చూసుకుంటున్నారు. ఎర్రమ్మ యింటిమీదో మిద్దెగది లేచింది.

నాలుగో ఏడు గడిచి ఆ మర్నాడు 'రాజు'కి అయిదేళ్ళు వస్తాయనగా ఆ రాత్రి మిద్దె మీద పడుకోబోయే ముందు వెంకటేశ్వరస్వామీ, సింహాద్రి నరసింహస్వామి, కనకమహాలక్ష్మి అమ్మవారల పటాలకూ నాయుడుగారి కుటుంబం గ్రూపు ఫొటోకి మొక్కించి, పక్కలో రాజుని పడుకోబెట్టుకొని, వాడి ఒళ్ళంతా తడుముకొని, ముద్దులు పెట్టుకొని గుండెలొత్తుగా వాడిని పొదువుకొని "రాజూ! రేపు నిన్ను బడిలో ఏస్తాను. బాగా నదువుకొని కలకటేరువయిపోవాల.



## మంచిసలహా



మొదటి వ్యక్తి అడిగాడు మిత్రుడిని.. "నాకూ,నా భార్యకు మధ్యన తగవులు రాకుండా ఏమైనా సలహా ఇవ్వు బ్రదర్."

రెండవ వ్యక్తి.. "పాటిస్తానంటె ఒక మంచి సలహా ఇస్తాను విను" అని "భార్య నోరు తెరిస్తే మనం నోరు మూసుకోవడం ఒక్కటే అందుకు సరియైన మందు" అన్నాడు.

'బివి'

## పి.జి.

సిటీబస్సులో హటాత్తుగా ఒక యువకుడు యువతి భుజంపైన చేయి వేసి తీయకుండా అలాగే నిలుచుండటంతో కళ్ళు ఎర్ర చేసి ఆ యువతి నిలదీసింది. "ఏయ్ మిస్టర్, ఏం చేస్తున్నావ్?"

యువకుడు సంతోషంగా "ఉస్మానియాలో పి.జి. "చేస్తున్నానండి!" " అని జవాబు ఇచ్చాడు.

'బివి'




## సందేహం

కొడుకు.. "నాన్నా, అమ్మ పాట పాడేప్పుడు కళ్ళు ఎందుకు మూసుకుంటుంది" అని అడిగాడు.

తండ్రి అందుకు.. "పాట వింటున్న ప్రేక్షకుల అవస్థను స్వయంగా చూసి ఓర్చుకునే కఠిన హృదయం లేక" అని చెప్పాడు.

'బివి'





## నిర్ణయం

రమ, ఉమ ముచ్చట్లాడు కుంటున్నారు?!

రమ.. "నా భర్త, నేను ప్రతి విషయంలో ఒకే నిర్ణయం తీసుకుంటాం తెలుసా?"

ఉమ.. ఎందుకూ! మీ ఆయనకు నిర్ణాయక స్వేచ్ఛ ఇవ్వలేదా?

'బివి'

కుటుంబానికి పేరు తేవాల. మాణిక్యంలాటి బొట్టుని కట్టుకొని ఒజ్జిరాల్లాటి పిల్లల్ని గనాల.. మేడలు గట్టాల. కారు క్కాల. కనకాబిసేకాలు సేయిచ్చుకోవాల' అని లాలించింది. రాజు మూలుగుతూ నిద్దురపోయాడు.

ఎర్రెర్రగా పొద్దు పొడుస్తుండగానే ఎర్రమ్మ కడుపులో ఒక పేగు క్రిచ్చుమంది- కార్నర్ దగ్గర ఎర్రకారు క్రిచ్చుమంది- రోడ్డుమీద హాహాకారాలు - పాకల్ల గేదెల అంబారవాలు - పాలేనికి నిప్పంటుకున్నట్టు పరుగులు పరుగులు. ఎర్రమ్మ కడుపులో మంటలు మంటలు. గుండెల్లో గుబాలు. గునపాలు. నెత్తిమీద పిడుగుల. పిడుగులు. ఒకటే పరుగు. ఒకటే పరుగు - రోడ్డుమీద మూగిన జనం తప్పుకున్నారు - ఎర్రమ్మకి తోవ యిచ్చారు.

ఆ డేంజరస్ కార్నర్లో, ఎర్రమ్మ యింటిముందు ఎర్రకారు ముందు చక్రాలక్రింద పచ్చడి పచ్చడం పోయి రక్తమండలం అయిపోయిన పసికూన. తలమీద ఏ భాగమూ పోల్చ శక్యం లేదు. చెదురు మదురుగా చిట్టి చేతులు, చిట్టి కాళ్ళూ, బొజ్జలోని పేగులు రోడ్డుమీద చచ్చిపోయిన పాము పిల్లల్లా అంటుకుపోయి వున్నాయి.

ఆ చేతులువాడివే! ఆ కాళ్ళు వాడివే! ఆ చారల చొక్కా బూడిదరంగు నిక్కరూ, ఆ ! అవి వాడివే! రాజువే! రాజువే!

"ఓర్నాయనో! నా రాజు కొండో! ఓర్నాయనో! నారాజు కొడకో! ఓర్నాయనో నారాజు తండ్రో" గుండెలవిసేలా, పేలిపోయేలా, బద్దలయేలా, పాలెం నలుదిక్కులూ రోదనతో ముంచెత్తింది. ఎర్రమ్మ కడుపుశోకం. ఆ శోకంతోనే అక్కడ ఆ రోడ్డుమీదే కుప్ప కూలిపోయింది ఎర్రమ్మ. ఆవిడి నింటికి చేర్చారు.

ఒకరి తర్వాతొకరుగా యిరుగు పొరుగులు ఎర్రమ్మకు ఉపచారాలు చేస్తూనేవున్నారు. నాయుడుగారి వంటమనిషి తోటమాలి భార్యా ఆ రాత్రి వరకూ ఎర్రమ్మను ఓదారుస్తూనే ఉన్నారు. ఆరోజంతా పచ్చి మంచినీళ్ళుముట్టలేదు, ఎర్రమ్మ ఎవరెన్ని చెప్పినా.

మరుచటి రోజు ఉదయాన్నే కాఫీలవేళకి నాయుడుగారి భార్య కాఫీ టిఫినూ పట్టుకొని వచ్చారు. ఎర్రమ్మని లేపి కూర్చోబెట్టి కొంచెం కొంచెంగా కాఫీ పట్టించారు. ఎర్రమ్మ తెప్పరిల్లింది. నాయుడుగారి భార్య "ఎంతన్యాయం జరిగిపోయిందెర్రమ్మా! నిన్ననంతా నాయుడుగారికీ నాకూ నిద్రాహారాలు లేవు- నువ్వు రాజునేదో చిన్నబడిలో వేస్తానన్నావని తెలసి మా ఆయన తెల్లారగట్లే ఫోను చేసి కాన్వెంటు వాళ్ళతో మాట్లాడి నీకొడుక్కి సీటు ఖాయం చేసారు. ఆ సంగతి మాలీ ద్వారా నీకు కబురు పెడదామని తోటలోకి వచ్చేనరికి పోర్టికోలో కారులేదు. మాపెద్దవాడు డ్రయివింగ్ నేర్చుకోడానికి కారు పట్టుకొని వెళ్ళేడని మాలీ చెప్పాడు - ఇంకో పదినిముషాల్లో యీ గోరం జరిగిపోయింది. నీకడుపు శోకానికి కారకులమయినాం. నిన్నొత్తిరిల్ల జేద్దామనుకొని నిన్ను సకల నాశనవూ జేసాం. ఆ పాపమంతా మాది. మాకుటుంబానిది. మమ్మల్ని మన్నించు. మమ్మల్ని కాపాడు. నీముఖం చూడలేక నాయుడుగారింట్లో కుమిలిపోతున్నారు. అది చూడలేక నిన్ను పలకరిద్దామని యిలా వచ్చేను" అని

ఓదారునన్నా, పై ంబెంగుతో కన్నీళ్ళొత్తుకుంటూ జాలి జాలి అన్నారు.

ఎర్రమ్మ హీన స్వర తో అంది: "అమ్మగోరూ! ఎవర్నునుకొని ఏ సెయ్యాల. ఎవరి కర్మానికెవరు కర్తలు. దేవుళ్ళతో పాటు ప్రతిరోజూ మీకుటుమా నికి కూడా మొక్కుకుంతున్నాను. దేవుళ్ళ మామీద కనికారం లేనప్పుడు మీరేటి సె య్యగలరు? మీరెల్లి రండమ్మగోరూ పొద్దే పోతుంది. నాకోసరం మీరెవుళూ సింతెట్టు కండమ్మా! నాఎతలు నేబడతాను- బగమం డు నాకేటి రాని పెట్టినాడో అలాగే రుగుద్ది. ఎళ్ళిరండమ్మా" అని ఆమెన పంపించి వేసింది.

ఎర్రమ్మని పరామర్శిం డానికి ఆ సాయంత్రానికి యిద్దరు తగుమ ఖష్యులతో నాయుడుగారు వచ్చారు. అప్పు కి ఎర్రమ్మ తెల్లగా పాలిపోయివుంది. కుండ త కొప్పు చెదిరిపోయివుంది. కంటికాటుక క్కళ్లమీద పేరుకుపోయివుంది. నడుం నకనక లాడుతూ వుంది. కళ్ళల్లో శూన్యం గుండె ఓ బండ!

"ఎర్రమ్మా! నువ్వీ గారొచ్చిన తొలిరోజుల్లో ఏకోటలోనొ వుండవల న దానివీ పేటలో పడ్డావనుకున్నాం. ఆ త త్తరవాత నీ సత్తెకాలపు పెనివిటితో న వ్వు మా అందరికీ సతీసావిత్రిలాగే అనిపి చావు. నీ కస్తాల్లో కాపుకాయడం మా ధర్మం అనుకున్నాం. మా ందరికీ తోడబుట్టిందానిలాగే తోపించావు. ఇందుకేనీ కష్టాల్లో నేనే కొమ్ము కాయాలనుకు ను. మా పెద్దబ్బా యి కారు డ్రయివింగ్ నేర్చుకోవడం కాదుగా నీకొడుకు ప్రాణాలు తీసేశాడు. నీకు తీరబోని శోకం కలిగించేడు. ఆ పాప వంతా నాదేనని నా నెత్తినే సుకుంటున్నాను. నువ్వేటి, అనుకోకపోతే--"అని సందేహిస్తూ ఆగేరు. అంతవ కూ తలదించుకొని, గుండెల్లోంచి మాటలు పెకిలించుకూంటూ, జీరపోయిన గొంతుల విచారాన్ని అదిమిపెడుతూ అన్న నాయుడు గారు ఎర్రమ్మ కళ్ళలోకి చూచేరు.

జా కళ్ళతో ఎర్రమ్మ శూన్యంగా చూచింది "నువ్వేటి అనుకోకు మీ బాకీలన్నీ చాలావ కూ వసూల్జేసాను. మీవాడి వైద్యానికీ, మీపాల వ్యాపారానికీ, అంతకుముందు నీ పురుటికీ మీ డబ్బేం ముట్టకుండా ఆ ఖర్చులన్నీ నేనే పెట్టుకున్నాను. ఓ అక్క జెల్లెలికిచ్చా ననుకున్నాను. నీ కొడుక్కి కాన్వెంటులో సీటు కూడా యీ రోజునే బేరమాడేను. ఈలోగా యీ పావం కట్టుకున్నాం. నామీదో, మాపెద్దబ్బయి మీదో పోలీసులు కేసు పెడితే పెట్టొచ్చు పెడితే పెట్టనీ అదెలాగో తప్పించేసుకోవచ్చును --- నువ్వు మాత్రం - ఏవనుకోకు. మామీదో కేసు పెట్టాలి" అని నాయుడు గారని, ఆగి, మళ్ళి అందు కున్నాడు.

" కొడుకు పోయినందుకు పరిహారంగా నీకో యాభైవేల నుంచి లక్షరూపాయిలవరకూ కోర్టువారిప్పిస్తారట. ప్లీడరుగారి అడిగితే ఆయన చెప్పేరు. అదనేనేం యిచ్చుకోనక్కర్లేదు. ఇన్స్యూరెన్సువాళ్లు యిచ్చుకుంటారు. నామీద కేసని నువ్వేం యిదవక్కర్లేదు. వాళ్ళ ఇన్సూరెన్సు వాళ్ళే యిచ్చుకుంటారు".

ఎర్రమ్మ వెర్రిగా నాయుడుగారివేపు చూచి అన్నది. "బాబయ్యా మీకొడుకనేగాదు, యింకేతల్లి గన్న కొడుకు కారణంసేత నా రాజుకొండ జీవం పోయినా దానికి కర్తెవడు? నా పెనిమిటి పేణాలు తీసినోడే నారాజుకొడుకు పేణాలు తీసేడను కుంతానుగాని మద్దిన మీ అబ్బాయేటి సేసినారు. పెనిమిటిది నాలొకలాగ సెల్లిపోతే నాకొడుకు దినాలింకోలా సెల్లిపోయినాయి. నా రాజుకొండ పేనం యిలవ ఏబయియేలో లచ్చో ఉంటదన్నారు గదా! అదెలాగ్గట్టినారా యిలవ? ఏలెక్కని గట్టినారా యిలవ? ఆడు కలకటేరవుతాడనుకున్నాను. కలకటేరిల వంతేనా ? పసువుల పేనాలకి యిలవ లున్నాయి గాని మడిసిపేనానికి యిలవేటి బాబయ్యా. పోనీ గట్టినారు నరే! నేనిలాగరబసోకంతో మాడిపోతన్నానే, రాతిబండనయిపోతున్నానే దానికేటి గడతారు యిలవ? ఎన్ని లచ్చలియ్యాలి! ఎన్ని కోట్లియ్యాలి.... అసలు దానికేటి కొలమానం -- బాబయ్యా ఆ బగమంతుడే మయ్యేడు. ఆ బగమంతుడిలాగే మీ కుటమానం కూడా నాకన్ని సాయాలూ జేసారు - ఇప్పుడు మీపెద్దబ్బాయో, మీరో అయ్యేట్టుకుపోయారు. మీరయితే ఒకటీ, మీ అబ్బాయయితే ఒకటీ, ఆ బగమంతుడయితే ఒకటీనా? నాకందరూ సవానవే." ఓ లిప్తసేపు ఆగి అంది. ""నాకేటీ బయంనేదు, ఆబగమంతుడలా, మీరూ సల్లగా ఉన్నన్నాళ్లూ మీరేం బెంగెట్టుకోకండి. కానో మనివి. నేనొచ్చిన కాణ్ణుంచి ఆ రోడ్డుమీద నాకళ్ళెదట పాతిక ముప్పయి మందిరి చచ్చిపోయారు నాకొడుకులాగే. ఇకముందైనా ఎవుళికీ కడుపు సోకం లేకుండగా ఆ రోడ్డు వంకర తీయించండి. ఆ పున్నెం కట్టుకోండి. ఆ డబ్బు కొంత నేనూ ఎట్టుకుంటాను. ఆపైని బగమంతుడే యిస్తాడు. మీరందరూ కలకాలం సల్ల గుండండి"

అందరూ నిరుత్తరంగా నిలిచిపోయారు.

